నీలగిరి నిత్యపద్యం
ఆటవెలది

పల్లె ప్రజలు జూడ పరుల పట్ల నెపుడు
పలకరింత్రు ప్రేమ వరుస కలిపి
నగర జనులు జూడ నవసరమ్ము కొరకె
మాటలాడునంట మాయచేయు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు


RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 112 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 21-7-2025 | పేజిలు -8 | వెల: రూ. 5.00




# నేటి నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు

- 17 బిల్లులు ఆమోదానికి ప్రభుత్వం యోచన
- పహల్గాం దాడిపై ప్రతిపక్షాల డిమాండ్‌తో చర్చకు అంగీకారం
- వివిధ అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయనున్న ప్రతిపక్షాలు

**న్యూఢిల్లీ -**
పార్లమెంటు వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఆగస్టు 21 వరకు సమావేశాలు జరగనున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తరువాత మొదటిసారిగా ఉభయ సభలు సమావేశమవుతు న్నాయి. 21 రోజులపాటు జరగనున్న ఈ సమా%ఎ% ్రశాలు వాడీవేడిగా కొనసాగే అవకాశాలు న్నాయి. పార్లమెంటు ఉభయ సభల్లో 8 కొత్త బిల్లులతో సహా 17 బిల్లులను ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, జియో హెరిటేజ్ సైట్స్, జియో రెలిక్స్ (సంరక్షణ, నిర్వహణ) బిల్లు, మైన్స్ అండ్ మినరల్స్ (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు, నేషనల్

-మిగతా 3 లో








## ఘనంగా లాల్‌దర్వాజ

# బోనాలు

**పట్టు వస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొన్నం**

- భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు
- ఆకట్టుకున్న పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు
- పోలీసుల పటిష్ట బందోబస్తు



**హైదరాబాద్, జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తల్లిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. బోనాలు సమర్పించి సల్లంగా సూడమ్మ అని ప్రార్థిస్తున్నారు. తెల్లవారుజామున కుమ్మరిబోనం సమర్పించడంతో మహంకాళి బోనాలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం తరఫున ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు

-మిగతా 2 లో



## ఇచ్చిన హామీలను
# నెరవేర్చుతున్నాం

- గత ప్రభుత్వం మహిళలను నిర్లక్ష్యం చేసింది.
- మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు
- మంత్రి వివేక్ వెంకటస్వామి

**చెన్నూర్,**
ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, గనుల ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఆదివారం చెన్నూర్ మండలం కిష్టంపేటలో ఏర్పాటు చేసిన

-మిగతా 2 లో

## తెలంగాణ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కు
# రూ. కోటి నజరానా

**రాహుల్ సిప్లిగంజ్ కు నగదు పురస్కారం ప్రకటించిన ప్రభుత్వం**

- ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం
- పాతబస్తీ కుర్రోడైన రాహుల్
- సిప్లీగంజ్ యువతకు మార్గదర్శకుడు -సీఎం రేవంత్



**హైదరాబాద్**
సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కు ఇచ్చిన హామీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారు. బోనాల పండగ సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ప్రకటించారు..సొంత కృషితో ఎదిగిన అతడు తెలంగాణ యువతకు మార్గదర్శకుడు అని పేర్కొన్నారు.పాతబస్తీ నుంచి ఆస్కార్ వరకు..హైదరాబాద్.. పాతబస్తీ కుర్రాడైన రాహుల్ సిప్లిగంజ్.. తన సింగింగ్ టాలెంట్‌తో అంచెలంచెలుగా ఎదిగాడు. ఆర్ఆర్ఆర్ సినిమాలో నాటు నాటు పాటతో అంతర్జాతీయ స్థాయిలో సంగీత ప్రియులను

-మిగతా 2 లో




## మోదీ బిగ్ బ్రదర్‌లా ఉండాలి
# బిగ్‌బాస్‌లా కాదు..

- వలస కార్మికులను కేసీఆర్ సొంత బిడ్డల్లా చూసుకున్నారు
- సమాఖ్య స్ఫూర్తికి మోదీ గండి
- హిందీ ప్రమోషన్‌కు కోట్ల నిధులు
- జర్నలిజం టాక్ షోలో కేటీఆర్ హితవు

**హైదరాబాద్,**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బిగ్‌బాస్‌లా కాకుండా బిగ్ బ్రదర్‌లా వ్యవహరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. బిగ్‌బాస్‌లాగా చిన్న రాష్ట్రాలను, దక్షిణాది రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించకూడదని సూచించారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఆదివారం నిర్వహించిన జర్నలిజం టాక్ షోలో కేటీఆర్ మాట్లాడారు. జర్నలిస్టు మారియాతో సుమారు అర్ధగంటపాటు జరిగిన టాక్ షోలో కేటీఆర్ అనేక అంశాలను ప్రస్తావించారు.వలస కార్మికులను కేసీఆర్ సొంత బిడ్డల్లా చూసుకున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. 2020-21 కొవిడ్ కాలంలో యూపీ, రాజస్థాన్‌తోటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులకు ప్రత్యేక రైళ్లు ఏర్పాటుచేసి స్వస్థలాలకు పంపించారని చెప్పారు. దేశంలో ఇలా పంపించిన తొలి ముఖ్యంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు.
హిందీ బెల్ట్ లీడ్ చేసే పరిస్థితి పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ జనాభా పరంగా కావద్దని కేటీఆర్ అన్నారు. కేంద్రం

-మిగతా 2 లో

## హైదరాబాద్ నగరంలో వెలుగులు నింపాలసిన
# విద్యుత్ తీగలు ప్రజల జీవితాల్లో చీకట్లు

**ఎప్పుడు ఎవరి పై తెగిపడతాయో తెలియని పరిస్థితి**

- ఈదురుగాలు, వర్షాలు లేకపోయినప్పటికీ విద్యుత్ తీగలు తెగిపడుతున్న పరిస్థితి
- పాత బస్తీ సహా ప్రధాన బస్తీల్లో ఇప్పటికీ నిజాం కాలంనాటి ఓవర్ హేడ్ లైన్లు ఇన్నస్తంభాలు
- తూతుమంత్రంగా విద్యుత్ శాఖ అధికారుల మరమత్తులు
- “నీలగిరి ఎక్స్ ప్రెస్ “ ప్రత్యేక కథనం

**హైదరాబాద్,జులై 20 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
విద్యుత్ తీగలు యవపాశాలవుతునాయి. ఇళ్లలో వెలుగులు నింపాలసిన విద్యుత్ తీగలు ప్రజల జీవితాలలో చీకట్లు నింపుతున్నాయి. నెత్తిన మృతి పాశాలల వేలాడుతున్న తీగలు ఎప్పుడు ఎవరి పై తెగిపడతాయో తెలియని పరిస్థితి కనిపిస్తంది. హైదరాబాద్ నగరంలో విద్యుత్ లైన్స్ పై నీలగిరి ఎక్స్ ప్రెస్ దినపత్రిక మీ ముందుకు

-మిగతా 8 లో





## రైతులకు అందని
# ద్రాక్షలా ఫసల్ భీమా

- ఈ వర్షాకాలం లో పంటల సాగు అంచనా 1.38 కోట్ల ఎకరాల పైనే
- పంటలు చేతికి వచ్చే దాకా రైతుకు కానరాని భరోసా.
- భీమా లేని సాగు - భీమా లేని పంటల పట్ల రైతుల నిరుత్సాహం.
- ఈ ఏడైనా ఉచిత పంటల భీమా అమలు చెయ్యాలని ప్రభుత్వానికి రైతుల వేడుకోలు.





**హైదరాబాద్, జూలై 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్రంలో పంటల సాగు ప్రకృతితో నిరుపేద రైతులు ఆడే జూదం లాగా మారింది. పంటలు సాగు చేయడం వరకు మాత్రమే తమ చేతుల్లో ఉందని, పంట పై పెట్టిన పెట్టుబడి సైతం తిరిగి తమ చేతుల్లోకి వచ్చేదాకా రైతుకు ఎటువంటి భరోసా లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రకృతితో మమేకమై రైతు చేపట్టే ఈ సాగు యజ్ఞంలో పలుమార్లు అతివృష్టి, అనావృష్టి, లేదా వరదలు, వడగాలులు, వడగండ్ల వానల రూపంలో ప్రకృతి నిరుపేద రైతుల పై పైచేయి సాధిస్తూ కర్షక కుటుంబాలకు తీరని వ్యధను మిగులుస్తున్నాయి. భవిష్యత్తు మీద ఆశతో అప్పుచేసి పంటల పై పెట్టుబడి పెట్టే రైతన్నలు ఆశించిన మేర దిగుబడి రాబట్టుకోలేని సందర్భాల్లో తీవ్రమైన

-మిగతా 2 లో

### తెలంగాణ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కు

# రూ. కోటి నజరానా

(మొదటి తరువాయి)

అలరించాడు. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు వచ్చిన విషయం తెలిసిందే! ఆస్కార్ అవార్డు పొందిన తర్వాత రాహుల్‌కు 2023 మే 12న టీపీసీసీ అధ్యక్షుడి హెూదాలో రేవంత్ రెడ్డి రూ.10 లక్షల నగదు ప్రోత్సాహం అందించారు.

**గద్దర్ అవార్డ్స్ ఫంక్షన్‌లోనూ..**

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కోటి రూపాయల నగదు బహుమతిగా ఇస్తానని ప్రకటించారు. ఇటీవల గద్దర్ అవార్డుల సందర్భంగా కూడా రాహుల్ సిప్లిగంజ్‌ను ప్రస్తావిస్తూ త్వరలోనే ప్రభుత్వం నుంచి బహుమతి ఉంటుందని సీఎం రేవంత్ చెప్పారు. నేడు పాతబస్తీ బోనాల పండగ సందర్భంగా రాహుల్‌కు రూ.కోటి నజరానా ప్రకటించారు. త్వరలోనే ఈ రివార్డ్ ను అందజేయనున్నారు.

### ఇచ్చిన హామీలను

# నెరవేర్చుతున్నాం

(మొదటి తరువాయి)

ఇందిరా మహిళా శక్తి సంబరాలు' కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయగా, స్వయంశక్తి మహిళా సంఘాలకు రూ.25 కోట్లు విలువైన వడ్డీలేని రుణాల చెక్కులను అందజేశారు.

**గత ప్రభుత్వం మహిళలను నిర్లక్ష్యం చేసింది.**

ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని చెప్పి విస్మరించిందని, మహిళలను కోటీశ్వరులను చేస్తానని కేసీఆర్ ఒక్కడే కోటీశ్వరుడు అయ్యాడని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్లు నిధులు వృధా చేసి కాంట్రాక్టర్లను ధనవంతులుగా మార్చిన విషయాన్ని గుర్తు చేశారు.

**మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు**

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థిక సాదికారతకు పెద్ద పీట వేసిందని, జిల్లాలోని 246 స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేసి కొత్త మార్గాన్ని చూపిస్తోందన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను కూడా సమర్థంగా అందిస్తుందని వివరించారు.

**నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు**

భివృద్ధి ప్రాధాన్యతలో భాగంగా మండలంలోని సోమనపెల్లి గ్రామంలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టామని, గత 18 నెలల్లో 500 మందికి సీఎం రిలీఫ్ ఫండ్, నియోజకవర్గంలో 8,000 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. విద్య, వైద్యం రంగాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని, చెన్నూరులో బస్ డిపో నిర్మాణం కోసం రవాణా మంత్రికి ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు.

### మోదీ బిగ్ బ్రదర్‌లా ఉండాలి

# బిగ్‌బాస్‌లా కాదు..

(మొదటి తరువాయి)

ఆదేశాల మేరకు నాడు దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణ పాటించాయని.. జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలు ఇప్పుడు జనాభా పరంగా బాగా ఉన్నాయన్నారు. జనాభా పరంగా పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాది రాష్ట్రాల అజమాయిషి పెరుగుతుందని తెలిపారు. ఇది భారతదేశానికి ఎంతో ప్రమాదకరమని.. దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. దేశాన్ని మొత్తం హిందీ బెల్ట్ లీడ్ చేసే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**సమాఖ్య స్ఫూర్తికి మోదీ గండి**

' బీజేపీకి లాభం ఉంటేనే ఏదైనా పనిచేస్తుంది. పార్టీపరంగా తనకు ఏమి లాభం లేదని ఏమీ చేయదు. కశ్మీర్‌ను రెండు రాష్ట్రాలుగా ఎవరైనా మార్చాలని అడిగారా? ఎందుకు మార్చారు. రాజకీయ ప్రయోజనం కోసం కాదా? మోదీ సర్కారు భారత దేశ సమాఖ్య స్ఫూర్తికి గండికొడుతున్నారు. ప్రధాని మోదీ బిగ్ బ్రదర్‌గా ఉండాలి. బిగ్‌బాస్‌లాగా చిన్న రాష్ట్రాలను, దక్షిణాది రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించకూడదు. 2014-23 వరకు మోదీకి పూర్తిగా ఎప్పుడూ మద్దతు ఇవ్వలేదు. అంశాలవారీగా మద్దతు ఇచ్చాము. సమాఖ్య దేశంలో రాష్ట్రాలు, దేశం కలిసి వెళ్లాలన్నదే తమ అభిమతం. ఎంఎస్‌ఎంఈ కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టండి. అక్కడ మంచి వనరులు ఉన్నాయి.' కేటీఆర్ తెలిపారు.

**హిందీ ప్రమోషన్‌కు కోట్ల నిధులు**

' హిందీని బలవంతంగా దక్షిణాదిపై ఎందుకు రద్దుతున్నారు. భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం అలాంటి దేశంలో హిందీ భాష అందరూ నేర్చుకోవాల్సిందేనని చెప్పడం తగదు. హిందీ ప్రమోషన్ కోసం కేంద్రం రూ. కోట్లు కేటాయిస్తున్నది. తెలుగు కోసం ఎందుకు నిధులు ఇస్తలేరు? దేశంలో 22 అధికార భాషలు ఉన్నాయి. సంస్కృతి, స్థానిక ఉనికికి ప్రతీకలుగా భాషలు ఉంటాయి. తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. రాజ్‌ఠాక్రే కూడా మరాఠీని బలవంతంగా రుద్దవద్దు. తెలుగు, తమిళనాడు.. ఎక్కడా బలవంతంగా రద్దుతున్నారు? దేశానికి రాజ్య భాష ఎందుకు? స్వాతంత్ర్యం ఇచ్చి ఇన్నేండ్లయింది. ఇప్పటికీ అందరూ బాగానే ఉన్నారు. ఇప్పుడు కొత్త హిందీ అనేది అందరిపై ఎందుకు బలవంతంగా రుద్దాలి?' అని కేటీఆర్ ప్రశ్నించారు.

## గంగపుత్ర సంఘాల ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి బోనాలు

**మెట్ పల్లి జూలై 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మెట్ పల్లి పట్టణంలో ఆదివారం రోజు మెట్ పల్లి పట్టణ గంగాపుత్ర సంఘాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరంలాగ ఆనవాయితీగా పట్టణ ఐదు చేతుల పోచమ్మ తల్లి ఆలయానికి గొల్లెండ్లతో ఊరేగింపుగా పట్టణ సంఘ భవనం నుండి పలు వీడులగుండా పోచమ్మ ఆలయం వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి ఐదు చేతుల పోచమ్మ తల్లి ఆలయం వరకు వెళ్లి పోచమ్మ తల్లి అమ్మవారికి బెల్లం అన్నం నైవేద్యం బోనంతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఇట్టి సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గొల్లెండ్లతో ఊరేగింపుగా వెళ్లి బోనంతో నైవేద్యం సమర్పిస్తామని అన్నారు. సకాలంలో వర్షాలు పడి పాడిపంటలు మంచిగా సమృద్ధిగా పండాలని పోచమ్మ అమ్మవారి దయతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ అమ్మవారి గంగపుత్రులు మొక్కలు సమర్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక పట్టణ అధ్యక్షులు పర్రె శంకర్, గంగపుత్ర సంఘాల అధ్యక్షులు మాన్కాల చిన్నయ్య , ఆర్మూర్ నరేందర్, ఆర్మూర్ రాజేష్, పర్మి నర్సయ్య , కుడుముల సాయన్న, తోపారపు నాగయ్య, మర్రి నరసయ్య , పారిపెల్లి శంకర్, ఆర్మూర్ గంగారం.ల్, మగ్గిడి సురేష్ , వాల్గోట్ సాయిలు, పారేపల్లి కిషన్, మాన్కాల పోచయ్య , తోపారం రాజేందర్, ఆర్మూర్ పోచయ్య , దీటి దీపక్, విజయ్, పర్రె రతన్, కమలాకర్, పర్రె లక్ష్మణ్, బొబ్బిలి శ్రీనివాస్, పర్రె సురేష్, రవి గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా లాల్‌దర్వాజ బోనాలు

(మొదటి తరువాయి)

బోనాలు తీసుకువచ్చే మహిళల కోసం ఆలయ నిర్వాహకులు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశారు. అలాగే నగరంలోని అమ్మవార్ల ఆలయాల్లో ఉదయం నుంచే పోతురాజుల విన్యాసాలు, డప్పుల చప్పులతో భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు, వృద్ధులు, పిల్లలతో దేవాలయాలు సందడిగా మారాయి. సాయంత్రం ఫలహార బండ్లను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మహంకాళి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టువస్త్రాలు సమర్పించారు. భారీ స్థాయిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**దేవాలయాల అభివృద్ధికి 1290 కోట్లు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

పాతబస్తీలోని లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి అమ్మవారిని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహచర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలసి సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించి.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆయన్ను ఆలయ మర్యాదలతో అర్చకులు, కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం దేవాలయ పునరుద్ధరణ పనులకు రూ.1290 కోట్లు కేటాయించిందన్నారు. బోనాలను వైభవోపేతంగా నిర్వహించుకునేందుకు రూ. 20 కోట్లు నిధులు మంజూరు చేసిందని తెలిపారు. భవిష్యత్తులోనూ జరిగే బోనాల జాతరలను ఇంకా మెరుగైన రీతిలో చేపట్టడం కోసం ఈ ప్రాంత అభివృద్ధితో పాటు సింహవాహిని మహంకాళి దేవాలయ అభివృద్ధికీ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గతనెల 26న నగరంలో ప్రారంభమైన బోనాల నుంచి ఇప్పటివరకు ఎక్కడా ఎలాంటి సంఘటనలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖ అధికారులు నిబద్ధత, బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా అధికారుల్ని డిప్యూటీ సీఎం అభినందించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ఒక విజన్‌తో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. నెలరోజుల బోనాల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా అనేక కళా ప్రదర్శనలు చేపట్టామనీ, ఆలయాల్లో అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి డిప్యూటీ సీఎం చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

**సింహవాహిని అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు..**

మహంకాళి అమ్మవారిని హైకోర్టు జడ్జి ఎస్.నంద దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు, కమిటీ సభ్యులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకాటి శ్రీహరి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, శాసనమండలి వైస్ చైర్మెన్ బండా ప్రకాష్, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ కవిత, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, ఫిషరీస్ చైర్మెన్ మెట్టు సాయికుమార్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, టీటీడీ చైర్మెన్ బీఆర్ నాయుడు, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. వెంకట్రావు, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, వివిధ కార్పొరేషన్ల చైర్మెన్లు, పోలీస్ అధికారులు, భక్తులు తదితరులు ఉన్నారు.

**భాగ్యలక్ష్మి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు**

చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భాగ్యలక్ష్మి అమ్మవారిని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు శక్తిని, ధైర్యాన్ని ఇవ్వాలని భాగ్యలక్ష్మి అమ్మవారిని కోరుకున్నాననీ, ప్రమాదాలు జరగకుండా అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అన్నారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు, బల్కంపేట ఎల్లమ్మ తల్లి కళ్యాణం, గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. అమ్మవారి ఆశీర్వాదంతో మంచి వర్షాలు, పాడిపంటలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు.

# నేటి నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు

(మొదటి తరువాయి)

యాండీ డోపింగ్ (సవరణ) బిల్లు, మణిపూర్ వస్తు సేవల పన్ను (సవరణ) బిల్లు వంటివి ఇందులో ఉన్నాయి. వీటితోపాటు ఇన్‌కం ట్యాక్స్-2025 బిల్లును కూడా కేంద్రం ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అభిశంసించే తీర్మానం కూడా ఈ సమావేశాల్లోనే పార్లమెంటు ముందుకు రానుంది. కాగా, ఆపరేషన్ సిందూర్ తరువాత ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని ఇండియా బ్లాక్ పార్టీలు పట్టుబట్టాయి. కానీ కేంద్ర ప్రభుత్వం సిద్ధ పడలేదు. భారత్, పాక్ కాల్పుల్లో 5 యుద్ధ విమానాలు నేలకూలాయని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు, కాల్పుల విరమణ వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు నిలదీయనున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హెూదా పునరుద్ధరణ అంశాలపై ప్రతిపక్షాలు చర్చలకు పట్టుబట్టే అవకాశాలున్నాయి. వీటితో పాటు మహిళలపై దాడులు, నిరుద్యోగం, ధరలు పెరుగుదల, వ్యవసాయ సంక్షోభం, అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన ఘటన వంటి అంశాలపై ప్రతిపక్షాలు లేవనెత్తేందుకు సిద్ధపడ్డాయి.

**వాడివేడిగా అఖిలపక్ష సమావేశం**

పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కొక తప్పదని ఆదివారం జరిగిన అఖిలపక్ష సమావేశంలోనే స్పష్టమైంది. సమావేశం అసాంతం వాడివేడిగా సాగినట్లు తెలుస్తోంది. పహల్గామ్ దాడి, అనంతర పరిణామాలపై పార్లమెంటులో చర్చించాల్సిందేనని, అలాగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. సోమవారం నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంటు ఉభయ సభలు సజావుగా నిర్వహించేందుకు ప్రతిపక్షాల సహకారం కోసం ఆదివారం ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. కేంద్ర మంత్రి జెపి నడ్డా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి 51 రాజకీయ పార్టీలకు చెందిన 54 మంది నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రతిపక్షాలు పహల్గామ్, ఆపరేషన్ సిందూర్, డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన, బీహార్ ఓటర్ల జాబితా, మణిపూర్ అశాంతి, నిరుద్యోగం, రైతులు, దేశ, విదేశాంగ విధానం తదితర అంశాలు లేవనెత్తాయి. అయితే, సభ సజావుగా జరిగేలా చూడాలని ప్రభుత్వం ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేసింది. సమావేశంలో ఆయా అంశాలపై నిర్మాణాత్మక చర్చకు హామీ ఇచ్చింది. అనంతరం కాంగ్రెస్ నేతలు ప్రమోద్ తివారీ, గౌరవ్ గొగోరు మాట్లాడుతూ పహల్గామ్, దానిపై లెఫ్టినెంట్ గవర్నర్ ఇచ్చిన ప్రకటక తీవ్రమైందన్నారు. ప్రభుత్వం దీనిపై పార్లమెంట్‌లో తన వైఖరి స్పష్టంగా తెలపాలని డిమాండ్ చేశారు. అలాగే భారత్ గౌరవాన్ని, సైన్యం ధైర్యాన్ని ప్రశ్నించే లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోడీ సమాధానం చెప్పాల్సిందేనన్నారు. దీంతో పాటు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయన్నారు. వీటిపైనా ప్రధాని సమాధానం ఇవ్వాలన్నారు. అలాగే, రక్షణ, విదేశాంగ విధానంపై మోడీ సభలో ప్రసంగించాలన్నారు. రెండున్నరేళ్లు గడిచినా మణిపూర్‌లో అశాంతి కొనసాగుతుందని, మోడీ ఇప్పటికీ అక్కడ సందర్శించి భరోసా కల్పించడం లేదని విమర్శించారు. ఆప్ ఎంపి సంజరు సింగ్ మాట్లాడుతూ.. వాణిజ్య ఒప్పందం పేరుతో కాల్పుల విరమణ ప్రకటించేలా చేశానని ట్రంప్ చెబుతున్నారని, ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. జెఎంఎం ఎంపి మహువా మాంఝీ మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి లేవనెత్తినట్లు తెలిపారు. ఒడిశాలో మహిళలపై జరుగుతున్న దారుణాలపై బిజెడి ఎంపి సస్మిత్ పాత్ర లేవనెత్తారు.

# రైతులకు అందని ద్రాక్షలా ఫసల్ భీమా

(మొదటి తరువాయి)

నిర్ణయాలు తీసుకుని తమ కుటుంబాలకు కన్నీటి వ్యధను మిగిల్చిన సందర్భాలు కోకొల్లలు. అవాంచిత ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలకు జరిగే నష్టాల నుండి రైతులను ఆదుకునే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 2016 సంవత్సరంలో ఫసల్ భీమా పథకాన్ని ప్రారంభించింది. తొలుత రెండు సంవత్సరాల పాటు ఈ పథకంలో కొనసాగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అనంతరం ఈ పథకానికి చెల్లించే ప్రీమియం అధికంగా ఉంది కానీ వచ్చే పంట నష్టపరిహారం తక్కువగా ఉందనే సాకు చూపించి, ఇంతకంటే మంచి పథకం రాష్ట్రం లో అమలు చేస్తామనే హామీతో 2018-19 లో ఫసల్ భీమా పథకం నుండి పక్కకు తప్పుకుంది. అప్పటినుండి నేటి వరకు గత 8 సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగం ఇటు భీమా లేని వ్యవసాయం చేయలేక, అలాగని వ్యవసాయాన్ని పూర్తిగా విడిచిపెట్టలేక అల్లాడిపోతుంది. రాష్ట్రంలో తిరిగి ఉచిత పంటల భీమా పథకాన్ని అమలు చేస్తామనే హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర గడిచిపోతున్నా ఫసల్ భీమా మార్గదర్శకాలపై ఎటూ తేల్చకపోవడంతో తెలంగాణ రైతాంగం లో నైరాశ్యం పెరిగిపోతుంది.

**రైతుల నడ్డి విరుస్తున్న పంటల ప్రీమియం భారం**

కేంద్ర ప్రభుత్వ ఫసల్ భీమా లో చేరే రాష్ట్రాలలో పంటల భీమా ప్రీమియం లో రైతులు 50% చెల్లిస్తే మిగిలిన 50% ప్రీమియం వాటాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తాయి. కాగా ఈ ప్రీమియం నగదు అనేది కంపెనీ అందించే ఇన్సూరెన్స్ పరిహారం మొత్తంలో వర్షాకాలం పంటలకు గాను రైతుల పై పడే భారం కేవలం 2 శాతంగా , రబీ పంటలకు 1.5 శాతంగా, ఉద్యాన మరియు వాణిజ్య పంటలకు 5% గా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఫసల్ భీమా పథకం నుండి వైదొలగడంతో ప్రస్తుతం రైతులు తమ పంటలను ఇన్సూరెన్స్ చేసుకోవాలంటే 100% ప్రీమియం భారాన్ని రైతు ఒక్కడే భరించాల్సి రావడంతో రాష్ట్ర రైతాంగం తమ పంటలను ఇన్సూరెన్స్ చేసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు.

**ఈ సీజన్ లో ఐనా ఫసల్ భీమా అమలయ్యేనా??**

ఈ ఏడాది ఏప్రిల్ నెలలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ వానకాలం సీజన్ నుండే రాష్ట్రాన్ని 11 క్లస్టర్లుగా విభజించి 26 జిల్లాలలో వరి పంటకు, మిగతా జిల్లాలలో ఆయా జిల్లాల ప్రధాన పంటలు 100% కవర్ అయ్యేలాగా రాష్ట్రం లో ఫసల్ భీమా అమలు చేయడానికి తగిన మార్గదర్శకాలు,విధివిధానాలు రూపొందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించినప్పటికీ ఈ విషయంలో ఎటువంటి పురోగతి సాధించిన దాఖలాలు కనబడటం లేదు. గత వాన కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఒక కోటి ముప్పై లక్షల ఎకరాల లో పంటల సాగు అంచనా ఉండగా, వరి 66.78 లక్షల ఎకరాలు, పత్తి 44 లక్షలు, మొక్కజొన్న 5.2 లక్షల ఎకరాలు సాగు అంచనా వేశారు. రాష్ట్రంలో ప్రతి ఏడు ఆగస్టు నుండి అక్టోబర్ మధ్యలో అతివృష్టి వల్ల సంభవించే వరదలు, ఫిబ్రవరి మార్చి నెలలో సంభవించే వడగండ్ల వానల వల్ల తీవ్రమైన పంట నష్టం సంభవిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పూర్తి న్యాయం చేయడంలో విఫలమైందని రైతాంగం అసంతృప్తితో ఉంది. ఇదే ఏడాది మార్చి నెలలో సంభవించిన వడగండ్ల వానల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 11,298 ఎకరాలలో, వరి , మొక్కజొన్న, మామిడి తోటలకు నష్టం వాటిల్లిన విషయం అందరికీ విధితమే. గత పక్షం దినాలుగా మన రాష్ట్రం లో వరుణుడు ముఖం చాటేయడంతో వర్షాకాలం పంటలు సాగు చేస్తున్న రైతాంగం తమ పంటలను బ్రతికించుకోవడానికి చేయని ప్రయత్నం అంటూ లేదు.. గత ఎనిమిది సంవత్సరాలుగా ఇలా భీమా లేని వ్యవసాయం చేస్తున్న రైతులకు పంటల భీమా అనేది అందని ద్రాక్ష లాగా మారిందనీ.. కావున ప్రతి ఏటా ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే పంట నష్టాలను, గత సాగు అనుభవాలను, రైతు ఆర్థిక పరిస్థితిని సైతం పరిగణలోనికి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రాష్ట్రంలో పంటల భీమా పై దృష్టిసారించి ఈ వాన కాలం సీజన్ నుండే పంటలకు భీమా సదుపాయం కల్పించాలని కోరుకుంటున్నారు.

2025 జూలై 21, సోమవారం -తెలుగు పంచాంగం (హైదరాబాద్)




మాసం - పక్షం
మాసం: ఆషాఢమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి
ఏకాదశి: జూలై 20 మధ్యరాత్రి 12:13 నుంచి జూలై 21 సాయంత్రం 9:39 వరకు
ద్వాదశి: జూలై 21 సాయంత్రం 9:39 నుంచి జూలై 22 మధ్యాహ్నం 8:05 వరకు
నక్షత్రం
రోహిణి: జూలై 20 రాత్రి 10:53 నుంచి జూలై 21 రాత్రి 9:07 వరకు
మృగశిర: జూలై 21 రాత్రి 9:07 నుంచి జూలై 22 రాత్రి 8:10 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:20 - 5:06
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 - 12:52
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 7:30 - 9:06
యమగండం: మధ్యాహ్నం 11:58 - 1:35
దుర్ముహూర్తం: ఉదయం 11:07 - 12:00 మరియు సాయంత్రం 5:59 - 6:50
వర్జ్యం: ఉదయం 8:10 - 9:58

# అతిథి అధ్యాపకుల నియామకానికి ఆహ్వానం



**నాగర్ కర్నూల్, జూలై 20 (ప్రెస్‌నోట్):**
జిల్లా కేంద్రంలోని నెల్లికొండ వద్ద ఉన్న ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్ తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్, కెమిస్ట్రీ, జువాలజీ, డైరీ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్ వంటి విభాగాల్లో బోధనకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో కనీసం 55 శాతం మార్కులతో అర్హత కలిగి ఉండాలి.నెట్, సెట్ లేదా పీహెచ్‌డీ అర్హత ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని వెల్లడించారు. దరఖాస్తులు జూలై 23 (బుధవారం) మధ్యాహ్నం 12 గంటల వరకు కళాశాల కార్యాలయంలో స్వీకరించబడతాయి. నియామకం కోసం మరిన్ని వివరాలకై ప్రత్యక్షంగా కళాశాలను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్హతలతో కూడిన ఉపాధ్యాయ అభ్యర్థులు వినియోగించుకోవాలని సూచిస్తున్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ బి.వెంకటేశ్వర్లు ను పరామర్శించిన డీఎస్పీలు వెంకట్ రెడ్డి, భాస్కర్....






**మోత్కూర్, జూలై 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సీనియర్ జర్నలిస్ట్ బి.వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను డిఎస్ పి లు కడారు వెంకటరెడ్డి, వేముల భాస్కర్ పరామర్శించారు. బి.వెంకటేశ్వర్లు తల్లి కిష్టమ్మ ఇటీవల ఆకస్మిక మృతి చెందిన విషయం తెలిసిందే. మోత్కూర్ లోని వారి స్వగృహంలో దివంగత కిష్టమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి డిఎస్పీలు ఘనంగా నివాళులు అర్పించారు. స్వర్గీయ కిష్టమ్మ కు నివాళులర్పించిన వారిలో పలువురు బాల్యమిత్రులు, గ్రామస్తులు, వివిధ పార్టీల నేతలు ఉన్నారు.

# పొంగి పొర్లిన మంగళవాగు, ఆనందంలో రైతులు

**దుర్గి.జూలై 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడచినా చినుకు జాడ లేకపోవడంతో రైతులు నిరాశతొ వున్న తరుణంలొ అల్పపీడణం ప్రభావంతో ఆదివారం దుర్గి లో కురిసిన వర్షంతో మంగళ వాగు ఉదృతిగా ప్రవహించడంతో రైతుల ఆశలు చిగురించాయి. ఈవర్షాల వలన తాగునీటి సమస్య తీరుతుందని కాలనీలోని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# చెందాయిపల్లిలో డంపింగ్ యార్డ్ తో తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు





**నాగర్‌కర్నూలు, జూలై 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్‌కర్నూలు జిల్లా చెందాయిపల్లి శివారులోని డంపింగ్ యార్డ్ పరిస్థితి దారుణంగా మారుతోంది. జంతు కళేబరాలు, చెత్త, వ్యర్థాలు చెదిరిపోయి దుర్వాసనతో పరిసరాలు భరించలేని స్థితికి చేరాయి. ఆధునిక పరికరాల ద్వారా శుద్ధి చేయలేకపోవడం, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కోట మైసమ్మ, భువనమ్మ, ఆంజనేయ స్వామి దేవాలయాల సమీపంలో డంపింగ్ నిర్వహణ వల్ల భక్తుల రాక తగ్గిపోయింది. సూర్య దేవాలయ నిర్మాణానికి దాత ఇచ్చిన స్థలానికి సైతం దీని ప్రభావం పడుతోంది. రోడ్ల వెంబడి ప్రయాణికులపై కుక్కలు దాడులు చేస్తుండగా, పొలాల్లో పనిచేయడానికి పనివాళ్లు రాకుండా పోతున్నారు.రైతు సంఘం నాయకులు, బీజేపీ కార్యకర్తలు సమస్య తీవ్రతను గుర్తించి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జోక్యం చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించకపోతే అన్ని సంఘాలతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఏటిగడ్డ శ్రీనివాసులు, నిరంజన్, వేణుగోపాలరావు, భాస్కర్, చెవ్వ ప్రమోద్ కుమార్, వారధి శీను, జగదీశ్వర్ రెడ్డి, విజయ్, ప్రసాద్ చారి, నవీన్ తదితరులు ఉన్నారు.

# మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా బెల్దే వేణుగోపాల్ గుప్త ఏకగ్రీవ ఎన్నిక




**ఇబ్రహీంపట్నం, జూలై 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇబ్రహీంపట్నం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా బెల్దే వేణుగోపాల్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన బేజగం రమేష్ గుప్త, రంగారెడ్డి జిల్లా కోశాధికారి వనపర్తి బద్రినాద్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో వాసవి భవనంలో ఎన్నికలు నిర్వహించారు. ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునితో పాటు ప్రధాన కార్యదర్శి కండె నరేష్ గుప్త, కోశాధికారి గంగాధర్ గుప్త లు ఎన్నికయ్యారు . ఈ సంద్భంగా ఎన్నికల అధికారిగా బేజగం రమేష్ మాట్లాడుతూ....ఇబ్రహీంపట్నం మండల్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గందే సురేష్ సుచన మేరకు ప్రస్తుత అధ్యక్షులు పసునూరి వినోద్ కుమార్ గుప్త ఆధ్వర్యంలో ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ గుప్త మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్యవైశ్య సంఘం మహాసభ సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

# వైశ్య రాజకీయ రణభేరికి గౌరవ నినాదం



**ఎల్బీనగర్లా, జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎల్బీనగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో వైశ్యవికాస వేదిక చైర్మన్ డా. కాచం సత్యనారాయణ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై, ఆగస్టు 3న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరగనున్న వైశ్య రాజకీయ రణభేరి కార్యక్రమానికి వేదికగా "గోడపత్రిక"ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ం "మన జనాభాను దృష్టిలో పెట్టుకొని అన్ని పార్టీల్లో వైశ్యులకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్‌తో, విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల్లో ప్రత్యేక హక్కులు అందించాలనే లక్ష్యంతో వైశ్య రాజకీయ రణభేరి ఏర్పాటు చేయడం జరుగుతోంది. విజయవంతం చేయడం ప్రతి ఆర్యవైశ్యుని బాధ్యత" అని పేర్కొన్నారు.అధిక సంఖ్యలో పాల్గొన్న సంఘ సభ్యులు స్పష్టమైన నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా ముందుకు తీసుకెళ్లారు. "ప్రతి ఇంటినుండి తరలి వచ్చి మన ఐక్యత చాటుదాం" అంటూ గర్వంగా ప్రకటించారు. గోడపత్రిక ఆవిష్కరణ అనంతరం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణ కలిగింది.ఈ సమావేశంలో గౌరవాధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ముఖ్య సలహాదారులు మంచికంట రమేష్ గుప్తా, ఉప్పల కృష్ణ గుప్తా, వర్తక సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, మొరిశెట్టి సంతోష్ గుప్తా, మర్యాల రాజు గుప్తా, సోమ నరసయ్య గుప్తా, నిచ్చెనమట్ల సురేష్ గుప్తా, రాజేశ్వర్ గుప్తా, లక్ష్మణ్ గుప్తా, లక్ష్మీనారాయణ గుప్తా, నాగరాజు గుప్తా, భావన రవి గుప్తా, మనోహర్ గుప్తా, నాగభూషణం గుప్తా, రమణా గుప్తా, వీరేశం గుప్తా, యాదయ్య గుప్తా, అంజయ్య గుప్తా, రాజోలు గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్

- ఎలిగేడు మండలంలో చదరంగం క్రీడాకారుల సన్మానం



**ఎలిగేడు, జూలై 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రంలో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ముందంజలో ఉందని ఎలిగేడు మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామి గౌడ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ చదరంగం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆయన కార్యాలయంలో ఎస్.జి.ఎఫ్. నేషనల్ చదరంగం క్రీడాకారుడు తాటిపల్లి విశాల్, అండర్ -13 క్రీడాకారుడు కేశెట్టి రిషి రాజ్‌లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లో చదరంగం వంటి మేధా క్రీడలు ప్రాచుర్యం పొందడం గర్వకారణం. చదరంగం ద్వారా ఏకాగ్రత, ఆలోచనా శక్తి పెరిగి, జీవిత లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చు" అని అభిప్రాయపడ్డారు. చదరంగం క్రీడాకారులకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మారం మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు కేశెట్టి రాఘవేంద్ర, ఎలిగేడు గ్రామపంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు తాటిపల్లి సతీష్ బాబు, కవ్వంపల్లి శ్రీనివాస్ (బంగ్లా), పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు ఐట్ల శ్రీనివాస్, కిక్కర్ల చందు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఉచిత వైద్య శిబిరం




**మిర్యాలగూడ, జూలై 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రకాష్ నగర్, గణేష్ నగర్ 8వ వార్డులో మహంకాళి అమ్మవారి ఆలయం సమీపంలో అపోలో హాస్పిటల్ బృందం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక నాయకుల విజ్ఞప్తికి స్పందించిన ప్రకాష్ నగర్ 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆంగోతు చక్రీ నాయక్ శిబిరానికి అనుమతి కల్పించారు.ఈ శిబిరంలో డాక్టర్ల సలహాతో వివిధ రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించగా, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అపోలో హాస్పిటల్ యజమాన్యానికి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మవారి చల్లని చూపు అందరిపై ఉండాలి..

- లింగ్యా నాయక్
- పడమటి తండా గ్రామంలో బోనాల పండుగ
- డప్పుల దరువులు.... చిందులేసిన యువకులు



**మహేశ్వరం,జులై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పడమటి తండా గ్రామంలో... లింగ్యా నాయక్ & మాజీ సర్పంచ్ అనిత రవి నాయక్ ఆధ్వర్యంలో... అమ్మవార్లకు పట్టు వస్త్రాలు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు సమర్పించడం జరిగింది అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుండి బోనాలు ప్రారంభమైతాయని లింగ్యా నాయక్ తెలియజేశారు.. లింగ్యా నాయక్ మాట్లాడుతూ.. అమ్మవారి చల్లని చూపు ప్రజలందరికీ ఉండాలని ఆషాడ మాస బోనాలు జాతరలో భాగంగా.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో.. మాజీ సర్పంచ్ అనిత రవి నాయక్, నేనెవత్ రాజు, ఇస్లావత్ రవి, సబవాత్ దేవుజా, సభావాత్ రవి, సభావాత్ రాములు, సబవాత్ తౌర్య, కాట్రవ హర్చాత్, కాట్రావత్ రాజు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# అమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండాలి

- బోనాల సందర్భంగా పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు
- పూజా కార్యక్రమాలలో పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి




**షాద్ నగర్, జూలై 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అమ్మ వారి అనుగ్రహం అందరిపై ఉండాలని ప్రజలందరు అమ్మవారి ఆశీస్సులతో సుఖశాంతులతో ఉండేలా దీవించమ్మ అని వేడుకున్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.షాద్ నగర్ పట్టణంలోని 6వ వార్డ్ లో జరుగుతున్న పోచమ్మ బోనాలలో బాగంగా పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్సి నాగర కుంట నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ లత శ్రీశైలం గౌడ్,విజయ్ కుమార్ రెడ్డి,కమిటీ ప్రెసిడెంట్ మంగ శంకర్,భాను శర్మ,సెక్రెటరీ శ్రీను,క్యాషియర్ షాప్ శ్రీశైలం,కాలనీ పెద్దలు అమర్నాథ్ రెడ్డి బ్యాంకు వెంకటయ్య,చంద్రశేఖర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ ,శివ,వెంకన్న బాబు ,కిరణ్,బబ్లు రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి,అనిల్,దినేష్ సాగర్,సుధీర్,మధు,గుట్ట రాజు, శబరిష్,అన్మరి రాజు,నరసింహ,జిజో జాన్సన్,తదితరులు పాల్గొన్నారు.

# త్రినేత్రా ఆసుపత్రి మెగా వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే బాలరాజు



**నర్సాపురం.జూలై 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఏలూరు జిల్లా, బుట్టాయగూడెం మండలంలో దొరమామిడి గ్రామంలో ఆదివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించారు. జంగారెడ్డిగూడెం త్రినేత్రా ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది ప్రజలు వైద్య సేవలు పొందేందుకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే సంకల్పంతో త్రినేత్రా ఆసుపత్రి చేపట్టిన ఈ మెగా వైద్య శిబిరం నిజమైన సేవా దృక్పథానికి ప్రతిరూపమన్నారు,ప్రజల ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత. ఇలాంటి శిబిరాల ద్వారా గ్రామీణ ప్రాంతాల ఆరోగ్య సమస్యలపై మేం మరింత దృష్టి పెట్టగలుగుతున్నాం అన్నారు.అనేక మంది వైద్యులు, నర్సులు, సాంకేతిక నిపుణులు తమ సేవలు అందించగా, వందలాది మంది గ్రామస్తులు వివిధ వైద్య పరీక్షలు, ఉచిత మందులు ఇచ్చారు.ఏజెన్సీ వాసులకు ఆరోగ్య సేవలు అందించడమే నిజమైన ప్రజాసేవ అన్నారు.

పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

- లక్ష్యం

సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.

మిషన్

- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

# కళ్ళకల్‌లో అమ్మవారి బోనాల మహోత్సవం



**మనోహరాబాద్, జూలై 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కళ్ళకల్ గ్రామంలో బోనాల పండుగ విశేషంగా నిర్వహించారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించగా, ఊరేగింపులు, ఒడిబియ్యాలు, మొక్కుల చెల్లింపులతో ఆ ప్రాంతం ఆనందోత్సాహాలతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పాల్గొని అమ్మవారి దర్శనం పొందారు. మండల కాంగ్రెస్ నాయకులు కూడా పూజ కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి పండుగ పరవళ్లు తీశారు. గ్రామదేవతను ఆశీర్వదించేందుకు వచ్చిన భక్తులతో కళ్ళకల్ గ్రామం పట్టు పండుగను తలపించింది.

# భక్తి భావానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాలు

- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**షాద్ నగర్, జూలై 20(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

షాద్ నగర్ మున్సిపల్ 6వ వార్డు.సాయి బాబా కాలనీలో పోచమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సంస్కృతిక విలువలకు, మరియు భక్తి భావానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల పండుగను ఘనంగా జరుపుకుంటున్న ఈ సందర్భంగా, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి షాద్ నగర్ మున్సిపాలిటీ 6 వార్డు సాయి బాబా కాలనీ లో పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా, అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని తల్లిని ప్రార్థించినమాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి "బోనాల పండుగ మాకు ఒక ఆధ్యాత్మిక ఉత్సవమే కాదు – ఇది మన ఐక్యత, మన గొప్పసంస్కృతి, మన విలువలకు నిదర్శనం. ఈ సందర్భం ప్రజలకు శుభం కలగాలని, అన్నివిధాలా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను," అని మాజీ ఎమ్మెల్యేచౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, మురళీ మోహన్(అప్పి),కాలనీ వాసులు అమర్నాథ్ రెడ్డి, వెంకన్న బాబు, భాను శర్మ, మంగ శంకర్ ,శ్రీను, శ్రీశైలం, చంద్రశేఖర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ ,కిరణ్,బబ్లు రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి,నీరటి వాసు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు..

# మందకృష్ణ మాదిగ సభకు మద్దతు కోరిన వికలాంగుల సంఘం



**ఎలిగేడు, జూలై 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ఈ నెల 25న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి డివిజన్ ఇంచార్జ్ కన్నం రఘుపతి పిలుపునిచ్చారు. ఎలిగేడు మండల సమావేశంలో మండల అధ్యక్షుడిగా మొలుగూరి సదానందం, కో కన్వీనర్‌గా ముద్రవేణి లచ్చయ్య నియమితులయ్యారు. కార్యక్రమంలో వికలాంగులు, వితంతువులు, పింఛన్దారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే శిరీషా దేవి జన్మదిన వేడుకలు

**చింతూరు డివిజన్ జూలై 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి జన్మదిన వేడుకలు చింతూరు మండలం ఎర్రగొండపాకల గ్రామ ప్రజలతో కలిసి చింతూరు మండల తెలుగుదేశం పార్టీ ఘనంగా జరుపుకోవడం జరిగింది బర్తడే అనంతరం పేద కుటుంబాలకు దుప్పట్లు ప్లేట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి చింతూరు మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ ఓబులేని నరసింహారావు పొదిలి రామారావు యూనిట్ ఇన్చార్జెస్ ముత్యాల శ్రీరామ్ శీలం తమ్మయ్య బూత్ ఇంచార్జ్ పల్లాల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గానుగట్టు తండాలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన సుంకిరెడ్డి



**వెల్దండ, జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

వెనకబడిన గిరిజన తండాల అభివృద్ధే లక్ష్యంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేపట్టిన సేవా కార్యక్రమాల్లో భాగంగా, వెల్దండ మండలంలోని గానుగట్టు తండాలో రూ.3 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రారంభించారు. గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఈ శుద్ధి కేంద్రం నిర్మితమైంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ، "ఫ్లోరైడ్ నీటి సమస్యతో బాధపడుతున్న తండాల్లో శుద్ధమైన త్రాగునీటిని అందించడం నా బాధ్యత. ఆరోగ్యవంతమైన గిరిజన తండాలే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. గతంలో వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి రూ.5 లక్షల విరాళం అందించిన విషయాన్ని తాండా వాసులు గుర్తు చేసుకున్నారు. నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. "మా సమస్యను చెప్పగానే స్పందించి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన సుంకిరెడ్డి గారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం" అని వారు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శాంతి గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ పత్యనాయక్, ఉప సర్పంచ్ రమేష్, లోక్య, భక్య, రాజు, బీక్య, పరమేష్, తరుణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఆదివారం మటన్, చికెన్ వండుతాం..

- కానీ బోనాల రోజు వంట రుచి వేరే స్థాయిలో ఉంటుంది!
- సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి



**సరూర్ నగర్,జూలై 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ... ప్రతి ఆదివారం మటన్,చికెన్ వండడం మా ఇంటిలో సాధారణంగా జరగే విషయం.అయితే అదే వంటను బోనాల పండుగరోజున,దేవుడికి నైవేద్యంగా,భక్తిశ్రద్ధలతో తయారు చేస్తే ఆ వంటకి వచ్చే రుచి మాటల్లో చెప్పలేనంత ప్రత్యేకంగా అనిపిస్తుంది.దేవుడికి అర్పించే ప్రసాదంగా భావించి చేసిన వంటలో ఒక పవిత్రత,నిస్వార్థత,ఆరాధన భావం కలిసిపోతాయి.ఇదే కారణంగా బోనాల రోజు వంటలో రుచి కేవలం మసాలాల వలన కాకుండా మనసు నిండిన శ్రద్ధ వల్లనూ రావచ్చని మా కుటుంబ సభ్యుల అభిప్రాయం.నేను వెజిటేరియన్ అయినప్పటికీ,మా ఇంట్లో వారు చెప్పే ఈ అనుభూతిని గౌరవంగా పంచుకుంటున్నాను అన్నారు.

## వస్త్రదానం - సేవకు చిరునామా




**కరీంనగర్, జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఈ కాలంలో పండుగలు, శుభకార్యాలకు కొత్త బట్టలు కొనడం పరిపాటి అయింది. తక్కువవయసు పిల్లలకు చిన్నవైనవి, వాడిన బట్టలు ఇంట్లో పేరుకుపోవడం సహజం. అటువంటి వస్త్రాలను పారవేయకుండా అవసరమున్నవారికి అందించడం మానవత్వానికి ముద్ర వేసినట్లే. ఇటీవల కరీంనగర్‌కు చెందిన నలుమాసు విజయప్రసాద్ తన కుటుంబ సభ్యుల పాతబట్టలను శుభ్రంగా భద్రపరిచి రెయిన్బో ఓల్డ్ ఏజ్ హోమ్ ఆశ్రమానికి అందించారు. "పాతబట్టలు పంపిణీ చేయడం ద్వారా వృద్ధులకు కొంత ఆత్మీయతను పంచొచ్చు" అంటూ ఆయన భావోద్వేగంగా చెప్పారు. వస్త్రదానం కేవలం విరాళం కాదు హృదయాన్ని తాకే మానవీయ సంకల్పం. ఈ తరహా చర్యలు సమాజాన్ని మరింత సహృదయంగా తీర్చిదిద్దుతాయి.

## స్వామి వివేకానంద నగర్ లో ఘనంగా బోనాలు ..




**ఫిల్మ్ నగర్, జూలై 20(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఖైరతాబాద్ నియోజకవర్గం జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ లో స్వామి వివేకానంద నగర్ లో ఆషాడ మాసం బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బస్తి అధ్యక్షులు బోయ సాయిలు సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీలో ఉన్న సమస్యలన్నీ తొలగిపోవాలి, పెద్దలు, పిల్లలు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారిని మనసారా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బస్తి జనరల్ సెక్రెటరీ ఆకుల రాజు, మధు, మల్లికార్జున గౌడ్, సాబ్ అన్న, కావలి కృష్ణ, అంజి, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లా మైసమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి సీతక్క



**బాలాపూర్, జులై 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగను పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గంలోని రామకృష్ణాపురం డివిజన్‌లో గల ఖిల్లా మైసమ్మ అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మంత్రి సీతక్క దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది.

## ఆషాడ మాసం బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మీర్పేట్, జూలై 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్ కట్ట మైసమ్మ అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసం బోనాల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భాగంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అమ్మవారినిదర్శించుకున్నారు.
ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, అధ్యక్షులు శీను నాయక్, అర్కల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి దేవాలయం లో అట్టహాసంగా బోనాలు.

- హాజరైన విహెచ్, నూతి శ్రీకాంత్, కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్









**అంబర్పేట్, జూలై 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** అంబర్పేటలోని తిరుమల్ నగర్ లోని ఈస్ట్ జోన్ డిసిపి ఆఫీస్ ఎదురుగా గల శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి దేవాలయం లో ఆదివారం బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తిరుమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ బోనాల కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంత్ రావు, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, కార్పొరేటర్ లు దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, బి.పద్మ వెంకట్ రెడ్డి, పోలినేని రామ్మోహన్ రావు, శంభుల శ్రీకాంత్ గౌడ్, మాజీ పోలీస్ అధికారి రాంపల్లి జైహింద్, ప్రముఖ సంఘ సేవకులు ఉప్పు సత్యనారాయణ, అసోసియేషన్ నాయకులు జి.సత్యనారాయణ, తూర్పు రామచందర్, ఎ.ఋషి తదితరులు పాల్గొన్నారు.
ఇంకా ఈ కార్యక్రమంలో కట్టమాలతి, కట్టా రజిత, జెర్రిపోతుల మని, పద్మ, భారతి, నల్లకాలువ సత్యవతి, రాంపల్లి లీల, ఉప్పరాల సుజాత, కనకవల్లి సూర్యకళ, మాధవి, లలిత, సుగుణ, భూదేవి, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కి రాజీనామా.... బీఆర్ఎస్ లో చేరిక



**నల్లబెల్లి, జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మేడిపేల్లి రాజు ఆధ్వర్యంలో సుమారు 100 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ం "యువతను మోసంచేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి. అభివృద్ధి నిధులను సొంత ఏజెన్సీలకు మళ్లించి, రైతుల యూరియా సమస్యను పరిష్కరించలేని అసమర్థ ప్రభుత్వం అధికారంలో ఉంది" అని విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో మండలంలోని గ్రామాలు అభివృద్ధి చెందాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి శూన్యంగా మారిందని ఆరోపించారు. మహిళా సంఘాల భవనాలు, కమ్యూనిటీ హాల్స్, సెంట్రల్ లైటింగ్, గ్రామపంచాయతీ భవనాల కోసం తెచ్చిన నిధులను రద్దు చేయడం, జీవోల ద్వారా వచ్చిన రోడ్ల పనులను నిలిపివేయడం కాంగ్రెస్ అసమర్థతకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలపై, బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు జరిపేందుకు పోలీసులు, అధికారులను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్, పిఎసిఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీలు, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ నడిపి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దానం.


- జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ మామిడి లక్ష్మి నర్సింగరావు...





**ఫిల్మ్ నగర్, జూలై 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** జూబ్లీహిల్స్ డివిజన్ లోని పలు బస్తీలలో జరిగిన బోనాల ఉత్సవాలలో స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొన్నారు. జైల్ సింగ్ నగర్, బీజేఆర్ నగర్, అంబేద్కర్ నగర్, పద్మాలయ తదితర బస్తీలలో జరిగిన ఉత్సవాలలో ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొని పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మరియు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ మామిడి లక్ష్మి బాయి, ఫిల్మ్ నగర్ 18 బస్తీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు మామిడి నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే దానం నాగేందర్ బైకు నడిపి ఉత్సవాలలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు.

## బోనాల పండుగలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులు



**పటాన్‌చెరు, జూలై 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కట్ట పోచమ్మ దేవాలయంలో బోనాల సందర్భంగా ఎమ్మెల్సీ డా. అంజిరెడ్డి, గోదావరి అంజిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో చిగురు శ్రీనివాస్, కుమార్ గౌడ్, మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్‌లో బోనాల సందడి



**షాద్ నగర్, జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆషాఢ బోనాల సందర్భంగా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు మల్లికార్జున కాలనీ, 6వ వార్డు సాయిబాబా కాలనీ, 7వ వార్డు సాయి బాలాజీ టౌన్‌షిప్ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తుల సందడి మధ్య ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పోతురాజులతో కలిసి నృత్యాలు చేసి పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించాను" అని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, చెంది తిరుపతి రెడ్డి, అగ్గనూర్ బస్వం, బాలరాజు గౌడ్, శ్రీశైలం గౌడ్, కొప్పునూరి ప్రవీణ్, మురళీమోహన్ (అప్పి), రాయికల్ శ్రీను, ఖదీర్, నరేష్, తుపాకుల శేఖర్, నెహ్రూ నాయక్, శ్రీను నాయక్, దిలీప్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గ్రామ దేవతలకు బోనాలు

- అమ్మవారి చల్లని చూపు గ్రామ ప్రజలందరికీ పైన ఉండాలి.. పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్
- డప్పుల దరువులతో.. బోనాల ముందు చిందులేసిన భక్తులు..





**మహేశ్వరం,జులై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. పిఎసిఎస్ చైర్మన్ మహేశ్వరం మంచే పాండు యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్ ఆధ్వర్యంలో... బోనాల పండుగ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా... బోనం నాని ఆధ్వర్యంలో... గ్రామంలో.. ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ఎల్లమ్మ తల్లి లంద బోనాల దగ్గర పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది అనంతరం.. 3 గంటల 30 నిమిషాలకు పోతురాజు బోనం పెద్ద ఎత్తున గ్రామ పెద్దల ఆధ్వర్యంలో.. తీయడం అనంతరం మ్యాతర్ బోనం తీసిన వెంటనే.. బోనం నాని ఆధ్వర్యంలో.. బోనాలు ప్రతి ఒక్క కాలనీ నుండి చత్రపతి శివాజీ మహారాజ్ చౌరస్తా దగ్గరికి చేరుకున్న తర్వాత.. అన్ని బోనాలు బోనం నాని ఆధ్వర్యంలో.. కోట మైసమ్మ తల్లికి మరియు మైసమ్మ తల్లికి, పోచమ్మ తల్లికి, ఇలా గ్రామదేవతలకు భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించుకోవడం జరిగింది ఈ సందర్భంగా మంచే పాండు యాదవ్ మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నారు అని తెలియజేశారు.. మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్ మాట్లాడుతూ... గ్రామంలో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఎంతో ఘనంగా అమ్మవార్లకు బోనాలు సమర్పించిన భక్తులకే కాకుండా కొన్ని అనివార్య కారణాలవల్ల బోనాలు సమర్పించుకొని వారి పైన కూడా గ్రామదేవతల ఆశీస్సులు ఉండాలని తెలియజేశారు... ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్లు,మాజీ వార్డు మెంబర్లు, వివిధ యూత్ నాయకులు, దేవదాయ శాఖ కమిటీ సిబ్బంది, అంబేద్కర్ సంఘం నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు, వివిధ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు, మరియు స్వచ్ఛంద సేవ సంస్థ నాయకులు, గ్రామ పెద్దలు యువకులు హిందూ భక్తులు ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది అని పిఎసిఎస్ చైర్మన్ మంచి పాండు యాదవ్ తెలియజేయడం జరిగింది.

## నాగర్ కర్నూల్ జిల్లా వ్యాయామ విద్యా ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**కల్వకుర్తి, జూలై 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి పట్టణంలోని యూటీఎఫ్ భవనము నందు వ్యాయామ విద్యా ఉపాధ్యాయ సంఘం తెలంగాణ(పీఈటీఏ టీఎస్) నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షులుగా యాదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి గా సీతారాం, కోశాధికారీగా బాలసుబ్రమణ్యం, మహిళా ఉపాధ్యక్షురాలిగా మణి, ఉపాధ్యక్షులుగా రాధకృష్ణ, లక్ష్మణ్ మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు రాష్ట్ర అబ్జర్వర్లు తస్లిం, రంగ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా యాదయ్య గౌడ్ మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతామని, వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతులు సాధించేలా రాష్ట్ర సంఘం ద్వారా ప్రభుత్వం దృష్టికీ తీసుకువెళ్లి పదోన్నతులు వచ్చేలా కృషి చేస్తామన్నారు. వేరువేరు సంఘాల పేరుతో కాకుండా అందరు ఒకతాటిపైకి వచ్చేలా ప్రయత్నం చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం నాయక్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి వడన్న, రమేష్ బాబు, శేఖర్ బాబు, స్వరూప, వెంకటేష్, కార్యవర్గ సభ్యులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను సన్మానించిన సమతా ప్రకాష్



**బాలాపూర్,జులై 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ రామకృష్ణాపురం డివిజన్లో కిల్లా మైసమ్మ అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క రావడంతో.. మహేశ్వరం నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు సమత ప్రకాష్ మంత్రి సీతక్కను ఘనంగా సన్మానించడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది బోనాల పండుగ సందర్భంగా సమత ప్రకాష్ మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ యొక్క అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి పైన ఎల్లవేళలా ఉండాలని ఆ తల్లి చూపు అందరిపై ఉండాలని సమత ప్రకాష్ తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్‌యూఐ,మహిళా కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది.

## మంత్రి వివేక్ వెంకటస్వామి గాంధారి మైసమ్మ ఆలయంలో బోనం సమర్పణ



**మంచిర్యాల, జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆషాఢ మాసం బోనాల సందర్భంగా బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మంత్రి వివేక్ వెంకటస్వామి దంపతులు పాల్గొన్నారు. మైసమ్మ తల్లికి బోనం సమర్పించి రాష్ట్ర ప్రజల శాంతి, క్షేమం, సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. 'తెలంగాణ భూమి శక్తి స్వరూపమైన గ్రామ దేవతల ఆరాధనలో ముందుంటుంది. ఇలాంటి భక్తి ఉత్సవాలు ప్రజల మానసిక శాంతికి, సామూహిక ఐక్యతకు వేదికగా నిలుస్తాయి" అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పండుగ సందడి మధ్య మంత్రికి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయానికి కార్యశాల



**సిరిసిల్ల, జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని లక్ష్యంగా పెట్టుకొని బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల కార్యశాల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ, వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ం "గ్రామీణ అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం మూడు నెలల రేషన్ బియ్యం, రైతులకు బోనస్, గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులే విజయం సాధించాలి" అని పేర్కొన్నారు. కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ, "గ్రామ పంచాయతీ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ జెండా ఎగరాలి. కార్యకర్తల కృషిని గుర్తించి, పార్టీకి బలం చేకూర్చాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లాడి రమేష్, రాంప్రసాద్, దశరథం రెడ్డి, ఆడెపు రవీందర్, రేగుల మల్లికార్జున్, మల్లారెడ్డి, మరుత సత్తయ్య, పొన్నాల తిరుపతిరెడ్డి, దుమాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయంగా ముందుకు తీసుకెళ్లే ప్రభుత్వం

- ఎమ్మెల్యే విజయరమణ రావు



**సుల్తానాబాద్, జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి నియోజకవర్గంలోని గర్రెపల్లి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపన, ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ, లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొని, స్వర్గీయ పురుషోత్తం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ం "పేదలకు ఇల్లు, రేషన్ కార్డులు, మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు, బీమా సౌకర్యం వంటి పది సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది. ఏడాదిన్నర కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఆరోగ్యశ్రీ కింద రూ. 10 లక్షల వైద్య సౌకర్యం, సన్న బియ్యం పంపిణీ, వడ్లకు బోనస్ వంటి పథకాలు ప్రజలకు చేరువయ్యాయి" అని వివరించారు. మహిళా సంఘాలకు ఇప్పటివరకు 4.94 కోట్ల వడ్డీ లేని రుణాలు, 56.50 కోట్ల బ్యాంకు లింకేజీ, 11.75 కోట్ల స్త్రీ నిధి కింద మంజూరయ్యాయని తెలిపారు. "ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి మేలు చేకూరుతోంది. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయంగా ముందుకు తీసుకెళ్లే ప్రభుత్వం ఇది" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేత్రదానం చేసిన కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ అభినందన



**కమాన్‌పూర్, జూలై 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తల్లి లక్ష్మీ నేత్రాలను దానం చేసిన బింగి మాధవరావు కుటుంబాన్ని సదాశయ ఫౌండేషన్ సత్కరించింది. సింగరేణి రీజియన్ జీఎం బైద్య నేత్రదానం మహాదానమని ప్రశంసించారు. జవహర్‌నగర్లో జరిగిన సంస్మరణ సభలో అభినందన పత్రం అందజేశారు.

## ట్రాన్స్ జెండర్ శ్రీయ ఆధ్వర్యంలో బోనాల సందడి

**శేరిలింగంపల్లి జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆదివారం రోజున అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో ట్రాన్స్ జెండర్ శ్రీయ ఆధ్వర్యంలో బోనాల పండగ లో బోనం ఎత్తుకుని డప్పు చప్పుడు లతో శివసత్తుల శిగం విన్యాసాలతో ప్రత్యేక ఆకర్షణ గా పాపిరెడ్డి కాలనీ అమ్మ వారి ఆలయ ప్రాంగణంలో విశేషంగా భక్తులను ఆకట్టుకున్నారు. ఆలయ నిర్వహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాధిక, సత్య, మానస తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ



**కల్వకుర్తి, జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి పట్టణంలోని సీకేఆర్ గార్డెన్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేశారు. వెల్దండ, చారగొండ, కల్వకుర్తి మండలాల లబ్ధిదారులకు ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఈ రుణాలు అందించారు. అదే కార్యక్రమంలో తిలక్ నగర్ మూడవ వార్డులో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఆర్డీవో శీను, మూడు మండలాల ఎమ్మార్వోలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఈ పథకం ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా స్వావలంబిగా మారే దిశగా ముందడుగు వేస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.

## డోలారోహణ నామకరణ మహోత్సవం

- పాలుగొన్న బిసం చెన్నకేశవ రెడ్డి మాజీ సీడీసీ చైర్మన్

**కొత్తకోట.జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కొత్తకోట పట్టణ ఆర్ కే ఫంక్షన్ హాల్ నందు గంగారపు రామచంద్రారెడ్డి కూతురు పుట్టు చీర కార్యక్రమం లో, పాలుగోన్నా మాజీ సీడీసీ చైర్మన్ బిసం చెన్నకేశవ రెడ్డి, మాజీ ఎంపీపీ. గుంత మల్లేష్. ఈ కార్యాక్రమం ఆనంద్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. శివసాగర్ కుమారుని డోలారోహణ నామకరణ మహోత్సవం భానుసాగర్ కుమారుని పుట్టినరోజు వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన మాజీ సి డి సి చైర్మన్ చెన్నకేశవరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్ మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాసులు మాజీ కౌన్సిలర్ అయ్యన్న, మరియు వారి మిత్రబృందం, తదితరులు పాలుగోన్నారు.

# గౌతమ్ మెడికల్ షాప్ చోరీ కేసు ఛేదించిన కరీంనగర్ పోలీసులు




**కరీంనగర్, జూలై 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో జూలై 16న జరిగిన గౌతమ్ మెడికల్ షాప్ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. దొంగలు రూ.3,000 నగదు, సెల్‌ఫోన్ అపహరించారు.దర్యాప్తులో పశ్చిమ బెంగాల్కు చెందిన సబ్బీర్ ఆలం, బీహార్కు చెందిన ఎండీ. రిజ్వాన్ ఆలం, మహమ్మద్ ఫర్హాన్ ఆలంలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.కేసు ఛేదనలో ఎస్సై జగదీశ్వర్, క్రైమ్ కానిస్టేబుళ్లు సాయి నేత్ర, ప్రశాంత్ల కృషిని ఇన్‌స్పెక్టర్ అభినందించారు.




ఎస్బిఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన విశ్వబ్రాహ్మణుల సహస్ర చంద్ర దర్శకుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గంగుల

## బాల సంఘం తొలి సమావేశం

### పిల్లల్లో మానసిక ధైర్యానికి పునాది






**కరీంనగర్, జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్లో బాల సంఘం తొలి సమావేశం కొత్తపెల్లి సాన్విత అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ ౹ "పిల్లల్లో మానసిక ధైర్యం, వినయం, సమాజం పట్ల గౌరవం చిన్నతనం నుంచే నేర్పాలి. నేటి బాలలే రేపటి పౌరులు" అని పేర్కొన్నారు.ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రామండ్లపెల్లి యుగేందర్ మాట్లాడుతూ ౹ "పిల్లలు ఇష్టమైన రంగాల్లో ఎదగాలంటే తల్లిదండ్రులు ఒత్తిడి లేకుండా ప్రోత్సహించాలి. బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బి. కారల్ మార్క్స్, పి. ప్రజ్వల్, బి. సుకృత షర్మీ, కె. సాన్విత, బి. సాహు మహరాజ్, సి హెచ్. సన్నిహిత, బి. సంహిత్, కె. ప్రజ్ఞస్తి, వి. జయదీప్, దక్షిత్, ఎల్. క్రాంత్, కాశీ, కె. పవిత్ర, శ్రీ వర్ధన్ చారి, జి. ప్రణీత్ తదితర బాల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గోరింటాకు-బోనాల వేడుకల్లో ఎల్లాపు మహిళల సందడి




**కరీంనగర్, జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని ఎల్లాపు మహిళా విభాగం ఆధ్వర్యంలో గోరింటాకు మరియు బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తుల్లో అలంకరించి, చేతులకు గోరింటాకు పెట్టుకొని పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు.వేడుకల్లో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ననువాల హరిప్రియ మాట్లాడుతూ ౹ "వాతావరణ మార్పులకు అనుగుణంగా జీవనశైలిని మార్చుకోవాలి. ప్రకృతిని పూజించడం ద్వారా మానవ జీవితం ఆరోగ్యంగా సాగుతుంది. అందుకే ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం శుభప్రదం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల కరుణ, సంధ్య, ప్రభావతి, సుజాత, సౌజన్య, కృష్ణవేణి, హైమావతితో పాటు 50 మంది మహిళలు పాల్గొని వేడుకను మరింత వైభవంగా మార్చారు.
సాంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

# వైశ్య భవన్ లో వైభవంగా జరిగిన వివాహ, పునర్వివాహ పరిచయ వేదిక

**కరీంనగర, జూలై 20( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆదివారం రోజున వైశ్య భవన్ ప్రత్యేక శోభను సంతరించుకుంది. ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో, మహాసభ జిల్లా అధ్యక్షులు కన్న కృష్ణ పర్యవేక్షణలో ఘనంగా వివాహ పరిచయ వేదిక,పునర్వివాహ పరిచయ వేదిక నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మాట్లాడుతూ.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ పాల్గొనడం జరిగిందని, ఆర్యవైశ్య సమాజంలో కొత్త వెలుగులు నింపేలా సాగిందనీ ఈ వేదికకు వధూవరులు, వారి తల్లిదండ్రులు, బంధువులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారనీ అన్నారు. సమాజ అభివృద్ధికి, కుటుంబ వ్యవస్థ బలోపేతానికి దోహదపడే కార్యక్రమంగా ఇది నిలిచిందన్నారు.మొత్తం 300 మంది వధూవరులు ఈ వేదికలో ఎన్రోల్మెంట్ చేసుకోవడం విశేషమన్నారు. వివాహానికి ఉత్సుకతతో ఉన్న వారు తమ వివరాలను సమర్పించి, ప్రత్యక్షంగా పరిచయాలు చేసుకోవడానికి ఈ వేదికను



వినియోగించుకున్నారన్నారు. సమాజ సేవకు మరో అడుగు ముందుకేసినట్టేనని,ఈ వేదిక ద్వారా వివాహ సంబంధాల విషయంలో వివిధ సామాజిక, ఆర్థిక వర్గాలకు చెందిన కుటుంబాలకు వేదిక కల్పించడమే కాకుండా, పునర్వివాహానికి సామాజిక గుర్తింపు ఇచ్చే గొప్ప ప్రయత్నంగా కూడా నిలిచిందన్నారు. విడాకులు పొందినవారు, దుఃఖాన్నుంచి బయటపడినవారు, తమ జీవితాన్ని మళ్లీ కొత్తగా ప్రారంభించాలనుకునే వారు ఈ వేదిక ద్వారా ఒకరికొకరు పరిచయమై కొత్త జీవితం ప్రారంభించే అవకాశాన్ని అందిపుచ్చుకున్నారనీ తెలిపారు.సంప్రదాయాల పరిరక్షణతోపాటు సమాజ అభివృద్ధికి వివాహ పరిచయ వేదికలు అవసరమని,యువత ఈ వేదికలను ఉపయోగించుకుని తగిన జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకోవాలని,సమాజ సేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.భవిష్యత్ కు బాటలు వేసిన వేదిక అని తెలిపారు.ఈ వేదిక ద్వారా ఏర్పడిన సంబంధాలు త్వరలో పెళ్లిగా మారే అవకాశం కావాలని కోరుకుంటున్నామన్నారు. వినూత్నంగా, సమగ్రంగా, బాధ్యతతో ఈ వేదికను నిర్వహించిన ఆర్యవైశ్య మహాసభను అన్ని వర్గాల వారు ప్రశంసించారన్నారు. ఇది కేవలం పరిచయ వేదిక మాత్రమే కాదనీ సమాజాన్ని కలిపే వేదికగా మారిందని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, కోశాధికారి పడకంటి శ్రీనివాస్, వివాహ పరిచయ వేదిక కమిటీ చైర్మన్ తొడుపునూరి తిరుపతి,ఆర్య వైశ్య మహాసబ కింద ఉన్న సంగ సభ్యులు,వివిధ కమిటీల డైరెక్టర్ లు,వివిధ కమిటీల చైర్మన్ లు,తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ బోనాల జాతరలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి

మందమర్రి, జూలై 20(నీలగిరి ఎక్స్ ప్రెస్) : మందమర్రి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఆషాఢ మాసం సందర్భంగా నిర్వహించిన పోచమ్మ బోనాల పండుగకు తెలంగాణ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ పూజల్లో భాగంగా పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించారు. గ్రామస్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, ఆరోగ్యం, శాంతి, ఐక్యత కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సంప్రదాయాలపై ప్రజల నమ్మకాన్ని చాటే ఇలాంటి జాతరలు రాష్ట్ర అభివృద్ధికి శుభపరిణామంగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు.అదేరోజు చెన్నూరు మండలంలోని కిష్టంపేటలో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి 246 మహిళా



సంఘాలకు రూ.25 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. అలాగే చెన్నూరు, కోటపల్లి, భీమారం మండలాల్లో కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం మహిళల అభివృద్ధిని విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చుతూ మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, ఆర్టీసీ ప్రయాణం, సన్న బియ్యం, వడ్లకు బోనస్, విద్యా-వైద్య రంగాల్లో మెరుగైన సేవలు అందిస్తోందని వివరించారు. సోమనపల్లి గ్రామంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగుతోందని, చెన్నూరు నుండి కొత్తగా ఐదు బస్ సర్వీసులు ప్రారంభించామని, బస్ డిపో కోసం రవాణా శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

## కరీంనగర్ బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని మంకమ్మ తోట మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పాల్గొన్నారు. అలాగే రామచంద్రపూర్ కాలనీ, రాంనగర్, మార్కండేయ నగర్ ప్రాంతాల్లో జరిగిన బోనాల కార్యక్రమాల్లోనూ ఆయన పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించారు.పండుగ సందడి మధ్య ప్రజలతో మమేకమై, ఆయురారోగ్య సుఖశాంతుల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## బోనాలు తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక

• కలెక్టర్ పమేలా



**కరీంనగర్, జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కోతిరాంపూర్ పోచమ్మ దేవాలయంలో బోనాలు సమర్పించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ౹ "తెలంగాణ జీవన విధానం, సంస్కృతి, సాంప్రదాయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లిస్తూ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కలెక్టర్, జిల్లా ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ప్రతి ఇంటిలో బోనాల సంబరాలు ఘనంగా జరుపుకుంటున్నారని, బోనాలు ఆత్మగౌరవానికి, ఐక్యతకు, సమిష్టికి నిదర్శనమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం బోనాల పండుగను అధికారికంగా నిర్వహించడం శుభ పరిణామమని పేర్కొన్నారు.

## జర్నలిజానికి నైతిక దిక్సూచి మల్లవజుల వంశీ




**కమాన్‌పూర్, జూలై 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సివిల్ సొసైటీ ఫోరం ఆధ్వర్యంలో మల్లవజుల వంశీకి ఘన సత్కారం జరిగింది. "నైతిక విలువలతో జర్నలిజాన్ని ప్రజల సమస్యలపై స్పందించే వేదికగా తీర్చిదిద్దుతున్న వంశీ పాత్రికేయతకు మార్గదర్శిగా నిలుస్తున్నారు" అని ఫోరం సభ్యులు ప్రశంసించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, చంద్రమౌళి, బిక్షపతి, శివానందం, శివశంకర్, వేణు, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## దాశరథి శతజయంతి సభలో కవితా శతఘ్ని జ్ఞాపకం




**కరీంనగర్, జూలై 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఫిలిం భవన్లో నిర్వహించిన దాశరథి శతజయంతి సభకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "దాశరథి తెలంగాణ సాహిత్య ఆస్తి. నిరంకుశ నిజాం పాలనపై కవితా శతఘ్నిలా విరుచుకుపడ్డారు" అని ఆయన పేర్కొన్నారు.దాశరథి పురస్కారంను ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. సభలో డా. గన్నమరాజు గిరిజా, తిరునగరి శరత్ చంద్ర, గంద్ర లక్ష్మణరావు, గజేందర్ రెడ్డి, డీ. రాజా రామ్మోహన్, గాజుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.స్థానిక కవులను ఎమ్మెల్యే శాలువాలతో, జ్ఞాపికలతో సత్కరించారు.

# హైదరాబాద్ నగరంలో వెలుగులు నింపాలసిన విద్యుత్ తీగలు ప్రజల జీవితాల్లో చీకట్లు

(మొదటి తరువాయి)

తెస్తున్న స్టోరీ ఇది. తెలంగాణలో ఈదురుగాలు, వర్షాలు లేకపోయినప్పటికీ విద్యుత్ తీగలు తెగిపడుతుండడాన్ని పరిశిలిస్తే డిస్ట్రిబ్యుషన్ లైన్ లో వ్యవస్థ ఎంత అధ్వానంగా ఉందో మనకు అర్థమౌతుంది. విద్యుత్ లైన్ లో నిర్వాహణ కోసం డిస్కమ్ లో ఏటా వందా కోట్లకుపాయిగానే కర్చు చేస్తున్నప్పటికీ కూడా ప్రమాదాలు మాత్రం ఆగటం లేదు. హైదరాబాద్ నగరంలో ప్రతి రోజు ఏదో ఒక చిన్న విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకుంటునే ఉన్నాయి. పాత బస్తీ సహా ప్రధాన బస్తీల్లో ఇప్పటికీ నిజాం కాలంనాటి ఓవర్ హేడ్ లైన్లు ఇన్నస్తంభాలు ఉన్నాయి. అలా ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ లైన్లు ఇప్పుడు సితిలావస్థకు చేరుకున్నాయి. తరచుగా తీగలు తెగిపడుతున్నాయి. స్తంభాలు ముట్టుకొంటే షాక్ కొడుతున్నాయి. లైన్ల అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల్లి తొలగించడం, లూస్ లైన్లను సరిచేయడం, దెబ్బతిన్న పిన్ ఇంసులేటర్లను మార్చడం, పాడైన ఫ్యూస్ బాక్సులను మార్చడం, డీటీర్ల దగ్గర ఎర్థింగ్ ఏర్పాటు చేయడం వంటిపనులకు భారీ మొత్తం వెట్టిస్తున్నపటికీ నిర్వహణ అంతంతమాత్రంగానే ఉంటుంది. నగరంలో పాత విద్యుత్ లైన్లు ట్రాన్స్ ఫార్మర్లు స్థానికుల పాళిట మృత్యుపాషాలు గా మారుతున్నాయి. వర్షాకలం ప్రారంభం కంటే ముందే అధికారలు ప్రాంతాల వారిగా







విద్యుత్ లైన్లు పరిశీలించడంతో పాటు ప్రమాదకరంగా ఉన్న పాత తీగలను తొలగించవలసి ఉంటుంది. ప్రధానంగా ఎల్బి నగర్, ఉప్పల్, ఎర్రగడ్డా, జీడిమెట్ల, కూకట్ పల్లి, అప్సిగూడా, సికింద్రబాద్, మియాపూర్, హాఫీస్ పేట, కుండాపూర్ ప్రాంతాల్లో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారినప్పటికీ స్థానిక అధికారులు పట్టించుకోడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అలాగే బేగం బజార్, చార్మినార్, అఫ్జల్ గంజ్, సికింద్రబాద్, కూకట్ పల్లి తోపాటు చాలా ప్రాంతాల్లో విద్యుత్ స్థంభాలు ఇళ్లకు, షాపులకు ఆనుకుని ఉన్నాయి. అయినా వాట్ని అధికారలు పట్టించుకోవడం లేదు. బోరబండ, హిమాయత్ నగర్, ఎల్లారెడ్డి గూడ, ఖైరతబాద్ వంటి ప్రాంతాల్లో హైట్ టెన్షన్ విద్యుత్ తీగలు కింద పెద్ద సంఖ్యలో బిల్డింగ్లు ఉన్నాయి. కొత్తగా నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారలు మాత్రం వాటికి నోటీస్లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. వెంటనే చర్యలు తీసుకొని విద్యుత్ తీగలు, శిధిలావస్థకు చెందిన స్తంభాలు తొలగించలీ అని ప్రజలు కోరుతున్నారు.


# ఆపరేషన్ సింధూర్‌పై పార్లమెంట్‌లో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం

**-కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**



**న్యూఢిల్లీ జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం కేంద్రం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రతిపక్షాలు పలు అంశాలపై చర్చించాలని డిమాండ్ చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై చర్చలకు ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అయితే, సభ సజావుగు జరిగేలా చూడాలని ప్రభుత్వం ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేసింది. సమావేశంలో ఆయా అంశాలపై నిర్మాణాత్మక చర్చకు హామీ ఇచ్చింది. సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ తామ విశాల హృదయంతో చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. రూల్స్, సంప్రదాయం మేరకు పని చేస్తామని. వీటిని చాలా విలువైనవిగా భావిస్తామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు.

# వియత్నాంలో బోటు బోల్తా.. 37మంది పర్యాటకులు మృతి



**హనోయి : జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వియత్నాంలో ఘోర ప్రమాదం జరిగింది. పర్యాటకుల బోటు బోల్తా పడటంతో 37 మంది మరణించినట్లు స్థానిక మీడియా ఆదివారం వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం .. శనివారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. ఉత్తర వియత్నాంలోని క్వాంగ్ నిన్హ్ ప్రావిన్స్‌లోని హాలాంగ్ బే వెళుతుండగా అకస్మాత్తుగా ఉరుములతో భారీ వర్షం కురిసింది. దీంతో బోటు బోల్తాపడినట్లు వియత్నాం మీడియా తెలిపింది. ఆ సమయంలో బోటులో 48 పర్యాటకులతో పాటు ఐదుగురు సిబ్బంది ఉన్నారు. 47మందిలో పది మందిని రక్షించగా, 37 మంది మరణించినట్లు తెలిపింది. మృతుల్లో 20 మందికి పైగా చిన్నారులు ఉన్నట్లు పేర్కొంది. నలుగురు బాధితులను గుర్తించాల్సి వుందని తెలిపింది. ప్రయాణికుల్లో అధిక భాగం హనోయి నుండి వచ్చినట్లు సమాచారం. జులై 20 (ఆదివారం) తెల్లవారుజామున విన్హ్‌జాన్హ్ 58 పర్యాటక బోటును ఒడ్డుకు తీసుకువచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంపై వియత్నాం ప్రధాని ఫామ్ మిన్ చిన్ అత్యవసర ప్రకటన జారీ చేశారు. రక్షణ శాఖ, ప్రజా భద్రతా శాఖ మరియు ఇతర సంబంధిత మంత్రిత్వ శాఖలు, ఏజన్సీలు, స్థానిక అధికారుల సమన్వయంతో సహాయక చర్యలను చేపట్టాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న సిబ్బంది సహా వనరులను వినియోగించాలని కోరారు.

# మలేరియా నివారణకు ఐసిఎంఆర్ కొత్త వ్యాక్సిన్





**న్యూఢిల్లీ జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మలేరియా నివారణకు కొత్త వ్యాక్సిన్ రూపొందించినట్లు భారత వైద్య పరిశోధన మండలి (ఐసిఎంఆర్) తెలిపింది. భువనేశ్వర్‌లోని ఐసిఎంఆర్ ప్రాంతీయ వైద్య పరిశోధన కేంద్రం, జాతీయ మలేరియా పరిశోధన సంస్థ, జాతీయ రోగనిరోధక శాస్త్రాల సంస్థ భాగస్వామ్యంతో ఈ వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు పేర్కొంది. అడ్‌ఫాల్సీవాక్స్ అనేది మలేరియాను కలిగించే ప్లాస్మోడియం పరాన్నజీవి రక్తంలో ఉన్న రెండు క్లిష్టమైన దశలను లక్ష్యంగా చేసుకోవడానికి రూపొందించిన మొట్టమొదటి చిమెరిక్ మలేరియా వ్యాక్సిన్ అని ఆ సంస్థ పేర్కొంది. ఈ వ్యాక్సిన్ మానవులను మలేరియా సంక్రమణ నుంచి రక్షించడమే కాకుండా.. వ్యాధి వ్యాప్తిని తగ్గిస్తున్నట్లు గుర్తించామని తెలిపింది. ప్రీక్లినికల్ దశలో మంచి ఫలితాలొచ్చాయని, ఇప్పటికే ఉన్న సింగిల్-స్టేజ్ వ్యాక్సిన్‌ల కంటే అడ్‌ఫాల్సీవాక్స్ ద్వారా మరిన్ని ప్రయోజనాలు చేకూరుతాయని ఐసిఎంఆర్ పేర్కొంది.

# ఇరాన్‌లో భూకంపం.. తజికిస్థాన్‌లోనూ ప్రకంపణలు




**టేహ్రాన్-జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇరాన్‌లో మరోసారి భూమి కంపించింది. ఆదివారం తెల్లవారుజామున ఉత్తర ఇరాన్‌లో భూకంపం వచ్చింది. దీని తీవ్రత 5.2గా నమోదయింది. భూమి అంతర్భాగంలో 4 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని యూరోపియన్ మెడిటేరనియన్ సీస్మోలాజికల్ తెలిపింది. భూకంపం వల్ల జరిగిన నష్టానికి సంబంధించిన వివారాలు ఇంకా తెలియరాలేదని అధకారులు తెలిపారు. మరోవైపు తజికిస్తాన్‌లో కూడా భూకంపం వచ్చింది. తెల్లవారుజామున 1 గంటలకు భూమి కంపించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 4గా నమోదైంది. ఈ భూకంప కేంద్రం 160 కిలోమీటర్ల లోతులో ఉంది. భారత్‌లోని అస్సాంలోనూ భూ ప్రకంపణలు చోటుచేసుకున్నాయి. అర్ధరాత్రి 12.56 గంటల సమయంలో నాగావ్ జిల్లాలో 2.9 తీవ్రతతో భూకంపం వచ్చింది. భూకంప కేంద్రం 40 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ తెలిపింది. కాగా, గత నెల 21న ఇరాన్‌లో భూ ప్రకంపణలు వచ్చిన విషయం తెలిసిందే. సెమ్నాన్‌లో 5.2 తీవ్రతతో భూమి కంపించింది. 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు.

# అసెంబ్లీలో మహారాష్ట్ర మంత్రి పేకాట



**ముంబై, జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఒక పక్క అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా, తనకేమీ సంబంధం లేనట్టు ఎన్సీపీ (అజిత్ వర్గం)కి చెందిన మహారాష్ట్ర వ్యవసాయ మంత్రి మాణిక్‌రావు అసెంబ్లీ హాల్‌లో తన ఫోన్‌లో పేకాట ఆడుకుంటున్న దృశ్యం తీవ్ర విమర్శలకు దారితీసింది. మహారాష్ట్రలో అధికారంలో ఉన్న బీజేపీ, ఎన్సీపీ (అజిత్ పవార్) కూటమిపై విపక్షాలు తీవ్రంగా మండిపడ్డాయి. మంత్రి రాజీనామా చేయాలని డింమాండ్ చేచశారు. ఎన్సీపీ (శరద్ పవార్) నేత రోహిత్ పవార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి రోజు 8 మంది రైతులు ఉసురుతీసుకుంటున్నారని, లెక్కలేనన్ని సమస్యలతో రైతులు బాధపడుతున్నారని, అయినా ఇవేమీ పట్టకుండా మంత్రి రమ్మీ ఆడటంలో బిజీగా మారిపోయారని విమర్శించారు. ‘ఈ తప్పుదారి పట్టిన మంత్రులు రైతుల సమస్యలను ఎప్పుడైనా వింటారా? అప్పుడప్పుడూ పేద రైతుల కష్టాలు తెలుసుకోవడానికి పంట పొలాల్లోకి రండి మహారాజా’ అని రోహత్ పవార్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# అమెరికాకు పెరిగిన చైనా అయస్కాంత ఎగుమతులు



**బీజింగ్ -జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమెరికాకు చైనాలో ఉత్పత్తి అయ్యే అరుదైన భూఅయస్కాంత ఖనిజాల ఎగుమతులు పెరిగాయి. మేతో పోలిస్తే జూన్‌లో ఈ పెరుగుదల ఏడు రెట్ల కంటే అధికంగా నమోదైందని చైనా కస్టమ్స్ గణాంకాలు చెప్తున్నాయి. గతేడాది అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత డోనాల్డ్ ట్రంప్.. చైనాను టార్గెట్ చేసుకుంటూ అనేక వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది చైనాపై భారీ సుంకాలు విధించారు. అటు చైనా కూడా అమెరికాపై పరస్పర సుంకాలకు దిగింది. అంతేకాదు.. చైనా నుంచి అమెరికాకు ఎగుమతయ్యే ఇలాంటి కీలక అయస్కాంత ఖనిజాలను కూడా తన ‘ఎగుమతుల ఆంక్షల జాబితా’లో పెట్టింది. దీంతో అమెరికాలో ఈ కీలక ఖనిజాల కొరత ఏర్పడి అక్కడి వాహన పరిశ్రమ పైనా ప్రభావం చూపింది. చైనా నుంచి ఏప్రిల్, మేలలో తగ్గిన ఈ ఖనిజాల ఎగుమతులు.. జూన్‌లో పెరుగుదలను నమోదు చేయటం గమనార్హం.

**అతిపెద్ద ఉత్పత్తిదారుగా చైనా**

ఈ కీలక అయస్కాంత ఖనిజాలను ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో ఉపయోగిస్తారు. ప్రపంచంలో భూఅయస్కాంతాల ఎగుమతిలో చైనా అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉన్నది. ప్రపంచ సరఫరాలో 90 శాతానికి పైగా ఈ దేశం నుంచే జరుగుతుంది. చైనా నుంచి యూఎస్‌కు ఈ అరుదైన ఖనిజాల ఉత్పత్తులు జూన్‌లో 353 మెట్రిక్ టన్ను(ఎంటీ) లకు పెరిగాయి. ఇది మేలో 46 ఎంటీలు మాత్రమే కావటం గమనార్హం. మేతో పోలిస్తే జూన్‌లో ఈ ఎగుమతులు 660 శాతం పెరుగుదలను నమోదు చేశాయని చైనాకు కస్టమ్స్ గణాంకాలు చెప్తున్నాయి. తమపై అమెరికా

# వరదల ధాటికి పాక్‌లో మృత్యు ఘోష



**న్యూఢిల్లీ జూలై 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పాకిస్థాన్‌లో కుండపోత వర్షాలకు వరదలు పోటెత్తాయి. భారీ వదరల ధాటికి ఆదేశంలోని పలు రాష్ట్రాలు అతలాకుతలమైయ్యాయి. ఖైబర్ పఖ్తుంఖ్వా, పంజాబ్, సింధ్, ఇస్లామాబాద్‌లోని వరద ప్రభావిత జిల్లాలను హై అలర్ట్‌లో ఉంచారు. అంతేకాకుండా భారీ వర్షాలకు ఆస్తీ, ప్రాణ నష్టం వాటిల్లింది. ఆ జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ ప్రకారం, వర్షాకాలం ప్రారంభం నుంచి ఇప్పటివరకు సుమారు 202 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో దాదాపు సగం మంది పిల్లలు ఉన్నారని తెలుస్తోంది. మృతుల్లో కనీసం 118 మంది ఇళ్ళు కూలిపోవడంలో మరణించారు. అలాగే 30 మంది ఆకస్మిక వరదల్లో ప్రాణాలు కోల్పోగా, మరికొందరు పిడుగుపాటు, విద్యుత్ షాక్, కొండచరియలు విరిగిపడటం వల్ల చనిపోయారు. పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యధిక మరణాలు సంభవించాయి. ఇక్కడ 123 మంది మృతిచెందారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలో 40 మంది, సింధ్‌లో 21 మంది, బలూచిస్థాన్‌లో 16 మంది, ఇస్లామాబాద్, ఆజాద్ జమ్మూకశ్మీర్‌లో ఒక్కొక్కరు మరణించారని ఆదేశ మీడియా సంస్థ జియో న్యూస్ పేర్కొంది.